ఉపాధ్యాయులు సమాజ మార్గ నిర్దేశకులు

- భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్‌రెడ్డి

శాలిగౌరారంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి

శాలిగౌరారం, సెప్టెంబర్ 21 : సమాజ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులే అని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 18మందిని శనివారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, తాసీల్దార్ యాదగిరి, ఎంఈఓ నాగయ్య, నాయకులు అన్నెబోయిన సుధాకర్, దండ అశోక్‌రెడ్డి, పాదూరి శంకర్‌రెడ్డి, బండపెల్లి కొమరయ్య గౌడ్, గూని వెంకటయ్య, లోకసాని రంగారెడ్డి, చింత దనుంజయ్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా పట్టణాభివృద్ధికి కృషి

- మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నీలగిరి, సెప్టెంబర్ 21: నల్లగొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 36వ వార్డులోని రాఘవేంద్ర కాలనీలో ఎల్ఆర్ఎస్ నిధులు రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శనివారం ఆయన స్థానిక కౌన్సిలర్ బండారు ప్రసాద్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత్ పథకం కింద పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొజ్జ నాగరాజు, కాలనీ వాసులు పున్నపురాజు యాదగిరి, వల్లందాసు మల్లికార్జున్, తిరుమల్‌రెడ్డి, గంట్ల అనంతరెడ్డి పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

ఇందుమూలముగా నా యొక్క క్షయింట్ అయిన శ్రీ పులి సుబ్బారావు, తండ్రి బుల్లెయ్య, వ: 71, వృత్తి: రిటైర్డ్ ఉద్యోగి, నివాసం: ఇంటి నెం.5-178 b131 b nagar, మంగళగిరి టౌన్, గుంటూరు జిల్లా ప్రస్తుత నివాసం: కోదాడ టౌన్ & మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ వారి సూచనల మేరకు సమస్త ప్రజానీకమకు తెలియజేయునది ఏమనగా
నా యొక్క క్షయింటుకు కోదాడ టౌన్ మరియు మండలం & సూర్యాపేట జిల్లా, కోదాడ, మున్సిపల్ పరిధిలో గల, బ్లాక్ నెం.12, గల సర్వే నెం.1043/అ.లో ప్లాట్ నెం.24లో ఖాళీస్థలం గల దాని విస్తీర్ణము చ.గ 208-00లు మరియు బ్లాక్ నెం.12 గల సర్వే నెం.1043/అ లో ప్లాట్ నెం.25లో ఖాళీ స్థలం గల దాని విస్తీర్ణము చ.గ.211-00లు గల ఖాళీ స్థలం ఇరా ఎకఖండముగా యున్న విస్తీర్ణము చ.గ.419-00 ఆయన పేరుతో కోదాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు రిజిస్ట్రీ కాబడిన విక్రయ దస్తావేజు నెం.1450/2008 ద్వారా ఆయనకు సంక్రమించియున్నది. నా యొక్క క్షయింటు తన పనుల నిమిత్తం తేది.16-09-2024న సుమారు ఉదయం 10 గంటల సమయంలో నల్లగొండకు వెళ్ళినారు అక్కడ నాగార్జున కాలనీ ఏరియాలో ఆటోలో ప్రయాణించు సమయంలో పైన ఉదహరించిన ఆస్తికి సంబంధించిన (ఒరిజినల్ దస్తావేజులు) విక్రయ దస్తావేజులు నెం.1450/2008 పోగొట్టుకొనియున్నారు. అట్టి దస్తావేజులు నా యొక్క క్షయింట్ అయిన శ్రీ పులి సుబ్బారావు గారు ఏదేని బ్యాంకులకు గాని. ఆర్థిక సంస్థలకు గాని. వ్యక్తులకు గాని, ఏ విధమైన తాకట్టు గాని కుదవ పెట్టుట గాని చేసియుండలేదు. ఇట్టి దస్తావేజు ద్వారా ఎవరికైనా ఏ విధమైన హక్కులు సక్రమించియున్న పక్షంలో ఈ క్రింద తెలిపిన చిరునామాకుసంబంధిత ఆధార ప్రతులతో వారి యొక్క హక్కులు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి (7) రోజులలో తెలుపుకొనగలరు. దారిమాల వచ్చిన అక్షేపణలు నా యొక్క క్షయింటునకు ఏ విధంగా కూడా బాధ్యులను చేయజాలవు. అభ్యంతరములు తెలియజేయవలసిన చిరునామా

సం/- షేక్ కరీముల్లా అడ్వకేట్
సాయి అపార్ట్‌మెంట్ ఎదురుగా,
భవాని నగర్, కోదాడ టౌన్, సూర్యాపేట జిల్లా,
సెల్:9705178603

SOGHRA COLLEGE OF TEACHER EDUCATION
Recognized by NCTE, & Affiliated to Mahatma Gandhi University, Nalgonda
Konda Bheemanapally (V), Devarakonda (M), Nalgonda Dist.
B.Ed - 2024 'B' CATEGORY MANAGEMENT SEATS ARE AVAILABLE
Management Seats for Ed.CET Qualified (or) Not-Qualified with 50% marks for OC's & 40% Marks for others (SC, ST & BC) in Degree
Con: 9491556102, 9440722535

CHINMAY CHANDRAMATI COLLEGE OF EDUCATION (B.Ed.)
Vill & Mdl: Devarakonda, Dist. Nalgonda, TS-508248
Recognized by NCTE, Delhi. Permitted by the Govt. of T.S and affiliated to MG University, Nalgonda
Application are invited for the 25% B-Category B.Ed. Management Seats (2024-2026) from the eligible Candidates. The vacancies as follows.

Mathematics	Physical Science/Biological science	Social Studies/English
06	08	11

The Applications should reach to the office on or before 09-10-2024,
Cell: 9703685303, 9177213746, Email: chinmaybedcollege@gmail.com
Principal

DON BOSCO COLLEGE OF EDUCATION (B.Ed.)
AKKALAIGUDEM, SLBC, Nalgonda (Dist.) 508001 - TS
(Recognized by NCTE, New Delhi & Affiliated to MG University, Nalgonda)
Application are invited for the 25% B-Category B.Ed. Management Seats (2024-2026) from the eligible Candidates. The vacancies as follows.

Mathematics	Physical Science/Biological science	Social Studies/English
06	08	11

The Applications should reach to the office on or before 09-10-2024.
Sd/- Correspondent
Cell: 9440951985.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidney Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

WANTED
★త్రివేణి హోంలేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774-All

BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

CHANGE OF NAME
I, KAKURALA VENKAT REDDY S/o. KAKURALA MUTHA REDDY Mother: KAKURALA LAXMAMMA, Spouse: KAKURALA DEEPTHI (Old Names) R/o. H.No.4-83, Vill: Kothagudem, Cheruvupally Post, Madugulapally Mandal, Nalgonda District, Telangana State. 508001 I have changed my Surnames as KAKULARAPU VENKAT REDDY, S/o. KAKULARAPU MUTHA REDDY, MOTHER: KAKULARAPU LAXMAMMA, SPOUSE: KAKULARAPU DEEPTHI (New Names)

HOUSE FOR SALE
★4BHK Duplex Villa 2200 Sft. in 300 Yds. in Doctors Cly., Behind White House, S/F, Just 10 Min. Walk to Metro, Malls. Rs. 3.50 Cr. 7671062499.
NT-326244

PLOT FOR SALE
★అబ్దుల్లాపూర్‌మెట్, లస్కర్‌గూడ, ఫిలింసిటీకి ప్రక్కన 100, 200 గజాల ప్లాట్ అమ్మబడును (నో బ్రోకర్స్). ఆసక్తిగలవారు సం॥ 9390189907.
NT-332596

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | హుజూర్‌నగర్ : 9182777638

తెలంగాణ కోసం పరితపించిన వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ

- ఎమ్మెల్యే బీఎల్ఆర్
- జిల్లా వ్యాప్తంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

మిర్యాలగూడలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

చండూరు : లక్ష్మణ్ బాపుజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 21 : తెలంగాణ కోసం నిత్యం పరితపించిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కొండా లక్ష్మణ్ వర్ధంతి సందర్భంగా సాగర్‌రోడ్డులో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, చాలుకూరి బాలు, రమాదేవి, పాండు, రాంబాబు పాల్గొన్నారు.

- నార్కట్‌పల్లి : పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షుడు గర్దాసు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి సుభాన్ముద్దిన్, దుస్తా రంగయ్య , సంగిశెట్టి వేణు , మిరియాల నగేశ్ , విరిగిపండ్ల స్వామి , పాన కాల శివ పాల్గొన్నారు.
- చిట్యాల : 10వ వార్డుకు చెందిన యువ శక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. సంఘం అధ్యక్షుడు సిలివేరు పరమేశ్, ప్రధాన కార్యదర్శి అయిలాపురం నరేశ్, కార్యదర్శి మద్ది మధు, ఉపాధ్యక్షుడు చింతపల్లి ప్రవీన్, కోశాధికారి అఖిల్ పాల్గొన్నారు.
- హాలియా : స్థానిక అమరవీరుల స్తూపం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చేరుపల్లి ముత్యాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జవ్వాజి వెంకటేశం, నాయకులు గద్దె నాగరాజు, పోశం శ్రీనివాస్‌గౌడ్, అవుతా సైదులు, డాక్టర్ సూర్యనారాయణ, గొటిశెట్టి సైదులు, బండి రమేశ్, రాపోలు రాము, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మర్రిగూడ : నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండ : నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

- చండూరు : స్థానిక చౌరస్తాలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మణ్ బాపుజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య, గౌరవాధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, సలహాదారు వెంకన్న, రావిరాల నగేశ్ పాల్గొన్నారు.
- మర్రిగూడ : మండలంలోనిశివన్నగూడెంలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు చెర్కు లింగం గౌడ్, వెంకటేశ్ గౌడ్, గడ్డం రమేశ్‌నేత, చంద్రశేఖర్, శ్రీనివాస్‌గౌడ్, రమేశ్‌చారి పాల్గొన్నారు.
- నల్లగొండ రూరల్ : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్డులోని పాల కేంద్రం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చీర పంకజ్ యాదవ్, మిర్యాల యాదగిరి, సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, వెంకటపతి, నారయణ యాదవ్, వెంకటేశ్వర్లు, సోమయ్య, సతీశ్, భాస్కర్ పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : పద్మశాలీ అఫిషియల్స్ అండ్ ప్రొఫెసనల్ అసోసియేషన్ (పోపా) ఆధ్వర్యంలో శనివారం ఎస్‌పీటీ మార్కెట్‌లో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోపా ప్రధాన కార్యదర్శి గూడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ కోసం ఆలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ శిఖరం బాపూజీ అన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రచార కార్యదర్శి పున్నమి ఆంజయ్య, ఆదినారయణ, వెంకటేశ్వర్లు, శ్రీహరి, పుల్లయ్య వెంకటేశం, దుర్గయ్య, సత్య, రాంప్రసాద్ పాల్గొన్నారు.

నేడు హైదరాబాద్ నుంచి బుద్ధవనానికి బైక్ ర్యాలీ

నందికొండ, సెప్టెంబర్ 21 : హైదరాబాద్ నుంచి సాగర్‌లోని బుద్ధవనం వరకు నిర్వాణరైడ్ పేరుతో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ పర్యాటక సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, బుద్ధవనం ప్రత్యేకాధికారి ప్రకాశ్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌లోని ది ప్లాజా హోటల్ వద్ద పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ర్యాలీని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. సుమారు 200 బైక్‌లతో ర్యాలీ కొసాగుతుందని, అనంతరం రైడర్లు బుద్ధవనాన్ని సందర్శిస్తారని తెలిపారు.

మూసీకి 1825 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

కేతేపల్లి, సెప్టెంబర్ 21: మూసీ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి శనివారం 1,825 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగింది. ప్రాజెక్టు కుడి కాల్వకు 120.82 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 314.14 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645అడుగులు(4.46 టీఎంసీలు)కాగా, ప్రస్తుతం 643.90 అడుగులు ఉన్నట్లు ఏఈ ఉదయ్‌కుమార్ తెలిపారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

చిట్యాల, సెప్టెంబర్ 21 : మండలంలోని నేరడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నోటు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఫౌండేషన్ ప్రతినిధులు వీరమళ్ల కార్తీక్, పెంటయ్య, మహేశ్, నరేందర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, ఎలిజాల శ్రీను పాల్గొన్నారు.

కోరం లేక మున్సిపల్ సమావేశం వాయిదా

- కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య సయోధ్య లేక పోవడమే కారణం

హాలియా, సెప్టెంబర్ 21 : హాలియా మున్సిపాలిటీ జనరల్ బాడీ సమావేశం శనివారం కోరం లేక వాయిదాపడింది. అయితే మున్సిపాలిటీలో కాంగ్రెస్ కౌలర్ల మధ్య సయోధ్య కుదరక పోవడంతోనే వారు సమావేశానికి హాజరు కాలేదని స్థానికంగా చర్చించుకుంటున్నారు. హాలియా మున్సిపాలిటీలో మొత్తం 12 మంది సభ్యులకు గానూ 8 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లే ఉండగా.. వారే సమావేశానికి హాజరు కాక పోవడం వెనుక అనేక కారణాలు ఉన్నట్లు తెలుస్తున్నది. హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్లు పరిపాలన అవసరాల కోసం తమ భర్తలను సలహాదారులుగా నియమించుకున్నారు. అయితే వారు కేవలం సలహాదారులుగా కాకుండా తామే అంతా అన్నట్లు వ్యవహరిస్తుండడంతో మిగతా కౌన్సిలర్లు జీర్ణించుకోలేక పోతున్నారు. చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్లు తమ పార్టీ వారే అయినప్పటికీ తమకు కనీస సమాచారం ఇవ్వకుండా మున్సిపాలిటీకి చెందిన విధాన నిర్ణయాలను సైతం వారే తీసుకొని అమలు చేస్తున్నారని కౌన్సిలర్లు వాపోతున్నారు. ఇటీవల అలీనగర్ వద్ద సాగర్ ఎడమ కాల్వపై నిర్వహించిన వినాయక నిమజ్జన ఏర్పాట్ల విషయంలోనూ తమకు కనీసం సమాచారం ఇవ్వలేదని మున్సిపాలిటీలో తమకు గుర్తింపులేకుండా చేస్తున్నారని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీతో సంబంధంలేని వ్యక్తుల జోక్యాన్ని నివారించాలని, 2019 మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపాలిటీలో పాలకవర్గ సభ్యుల నిర్ణయం ప్రకారమే ముందుకు సాగాలని కోరుతూ 3వ వార్డు కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్ రెండు రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. శనివారం నాటి సమావేశానికి ఐదుగురు మాత్రమే హాజరు కావడంతో కోరంలేక వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి తెలిపారు.

ఆరోగ్యమిత్రల సమ్మె సక్సెస్

- దిగొచ్చిన సర్కారు.. సమ్మె విరమించిన ఉద్యోగులు

నీలగిరి, సెప్టెంబర్ 21: పలు డిమాండ్ల సాధనకు నాలుగు రోజులుగా ఆరోగ్యమిత్రలు చేస్తున్న సమ్మెకు దిగొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. దాంతో శనివారం ఆరోగ్య మిత్రలు తమ సమ్మెను విరిమించి విధులో చేరారు. క్లాక్‌టవర్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గోలి నాగరాజు మాట్లాడుతూ ప్రవేటు, ప్రభుత్వ ఆస్పత్రులల్లో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రలకు డాటా ఎంట్రీ ఆపరేటర్ క్యాడర్ కల్పించి జీఓ నంబర్ 60 ప్రకార వేతనాన్ని రూ.15,600 నుంచి 19,500కు పెంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బురుగు సైదులు, ఆరోగ్య మిత్రలు చెరుకు మల్లయ్య, లింగస్వామి, గోవిందర్‌రెడ్డి, నరేశ్, ఆవుల వే ణు, రామలింగయ్య, భరత్‌రెడ్డి, నాగరాజు, భోజ్యా నాయక్, రాధ, ఇందిర, వరలక్ష్మి, శశికళ, వినోద, కవిత, సంతోష పాల్గొన్నారు.

సీఎం సహాయనిధితో పేదలకు మేలు

- ఎమ్మెల్యే వేముల వీరేశం

ఎల్ఓసీ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నీలగిరి, సెప్టెంబర్ 21 : సీఎం సహాయనిధితో పేదలకు మేలు కలుగుతుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన గోగుల రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. ఆమెకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.5 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని శనివారం నకిరేకల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో రాములమ్మ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, నాయకులు ఉన్నారు.

వినాయక విగ్రహం పూజలు

నకిరేకల్, సెప్టెంబర్ 21 : నకిరేకల్ పట్టణంలోని 8వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన అంతటి భిక్షమయ్య మృతి చెందగా ఎమ్మెల్యే మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ లింగాల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు చౌగోని శ్రీనివాస్, లక్ష్మణ్, కందాల భిక్షంరెడ్డి, యాసారపు వెంకన్న, వెంకన్న ఉన్నారు.

ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి

- సబ్‌కలెక్టర్ అమిత్ నారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ నారాయణ

మిర్యాలగూడ, సెప్టెంబర్ 21: ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను బీఎల్ఓలు పారదర్శకంగా చేపట్టాలని సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. శనివారం పట్టణంలోని ఏఆర్‌సీ ఫంక్షన్‌హాల్లో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని బీఎల్ఓలు, సూపర్‌వైజర్లకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా 18 ఏండ్లు నిండిన ఓటర్లను నమోదు చేయాలని, స్థానికంగా లేని వారు, మృతి చెందిన వారి ఓట్లు తొలగించాలని సూచించారు. ఇంటింటి సర్వేను అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలన్నారు. సమావేశంలో తాసీల్దార్ హరిబాబు, సీడీపీఓ మమత పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

నర్సింహ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(దేవరకొండ), సెప్టెంబర్ 21 : దేవరకొండ పట్టణంలోని 19వ వార్డుకు చెందిన వీరమళ్ల నర్సింహ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ ఆయన ఇంటికి వెళ్లి నర్సింహ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బాబా, రమావత్ తులసీరాం, కృష్ణ, అఫ్రోజ్ ఉన్నారు.

ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్

సోషల్ ఆడిట్‌లో పాల్గొన్న అధికారులు

మునుగోడు, సెప్టెంబర్ 21 : మండలంలో జరిగిన ఉపాధి పనులకు సంబంధించిన సోషల్ ఆడిట్ ఓపెన్‌ఫోరం శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఏపీడీ నరసింహారావు, జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంపై గ్రామసభలో వచ్చిన అభ్యంతరాలను చదివి వినిపించారు. కార్యక్రమంలోఎంపీడీఓ పూజ, అధికారులు ఫపొయొద్దీన్, గౌతమి, శ్రీనయ్య, తనిఖీ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు జతిన్‌యాదవ్

జతిన్‌యాదవ్

పెద్దవూర, సెప్టెంబర్ 21: వచ్చే నెల 6 నుంచి 10వ తేదీ వరకు ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో జరిగే జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పెద్దవూర మండలంలోని నాయనవాని కుంట గ్రామానికి చెందిన నడ్డి జతిన్‌యాదవ్ ఎంపిక య్యాడు. ఈ నెల 14న నల్లగొండలో నిర్వహించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి సీడీఎస్ఈ క్లస్టర్ అథ్లెటిక్ పోటీల్లో 5 కిలోమీటర్ల పరుగు పందెంలో జతిన్‌యాదవ్ ప్రతిభ కనబర్చి సిల్వర్ మెడల్ సాధించాడు. దాంతో అతడిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. జతిన్‌యాదవ్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికవ్వడంపై తల్లిదండ్రులు నడ్డి బాలరాజు యాదవ్ అంజలి, కుటుంబసభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

కార్మికుల వెల్ఫేర్ బోర్డు స్కీమ్‌లను ప్రైవేటు కంపెనీలకు ఇవ్వద్దు

- బీఆర్ఎస్‌కేవీ మండలాధ్యక్షుడు మామిడి రమేశ్

శాలిగౌరారం, సెప్టెంబర్ 21 : భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేసే స్కీంలను రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు చేస్తున్న ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని బీఆర్ఎస్‌కేవీ మండలాధ్యక్షుడు మామిడి రమేశ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కార్మికులకు న్యాయం చేసేలా జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 23న లేబర్ కమిషనర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి: సీఐ నవీన్

చింతపల్లి, సెప్టెంబర్ 21 : యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నాంపల్లి సీఐ నవీన్ సూచించారు. శనివారం చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వర నగర్ ప్రాథమిక పాఠశాలలో పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని అందుకు అనుగుణంగా కష్టపడి చదువాలని సూచించారు. కార్యక్రమంలో పీఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చెల్లం పాండురంగారావు, పంచాయతీ కార్యదర్శి జర్పుల పద్మ, హెచ్ఎం కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో సివిక్స్ ఉపాధ్యాయుడి కోసం దరఖాస్తులు

త్రిపురారం, సెప్టెంబర్ 21: మండలంలోని మోడల్ స్కూల్, కళాశాలలో సివిక్స్ బోధించడానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌